
ఆణిముత్యాలు



పూజ్యశ్రీ భిక్షమయ్య గురూజీ

ఆణిముత్యాలు



పూజ్యశ్రీ భిక్షమయ్య గురూజీ

ప్రచురణల విభాగము

ధ్యానమండలి

29-11-4A , భవాని బిల్డింగ్, గవర్నరుపేట,
మల్లాది వారి వీధి, విజయవాడ -2.
ఫోన్.నెం.: 0866 442220

ఆణిముత్యాలు
పూజ్యశ్రీ భిక్షమయ్య గురూజీ

ముద్రణ
2003


గ్రాఫిక్స్ & ప్రింటింగ్
భావనా ఆఫ్‌సెట్ ప్రింటర్స్
ఫోన్.నెం.: 0866- 481504

అర్పితం

నాకు మృధు మధురమ్మైన జన్మనిచ్చి
నాలో ఆధ్యాత్మిక దీపాన్ని వెలిగించి,
నా ఈ స్థితికి మూలకారకులైన నా తల్లిదండ్రులు
కీ॥ శే॥ చల్లగుండ్ల హనుమయ్య, రామమ్మ గార్లకు



కీ॥ శే॥ చల్లగుండ్ల హనుమయ్య,రామమ్మ



కీ॥శే॥ కోట సీతారామయ్య

తన జీవిత సర్వస్వాన్ని నాకు ధారపోసి, తన శక్తిని నాకు అందించి, నన్ను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో అహర్నిశలు కృషిచేసిన మా బావగారైన కీ॥శే॥ కోట సీతారామయ్యగార్కి ఈ ఆణిముత్యాలను అంకితం చేస్తున్నాము. . . .



పూజ్యశ్రీ భిక్షమయ్య గురూజీ,
సూర్యకుమారి మాతాజీ

తొలిపలుకులు

మానవ మేధస్సు విశ్వపు గ్రంథాలయం. దానికి పరిధిగాని, పరిమితిగాని వుండదు. వెలుపల నుండి ఎటువంటి సమాచారం అందవలసిన పనిలేదు. అంతా దానియందే వుంటుంది. ఉపరితలపు అలజడులను తొలగించుకొని ప్రశాంతంగా వుండగలిగితే దాని ద్వారా అద్భుతాలు సృష్టించవచ్చు. మానవ మేధస్సులన్నీ ఒక్కటే. తర్ఫీదులో మాత్రమే వ్యత్యాసముంటుంది.

"అగాధమౌ జలనిధిలోనా ఆణిముత్యమున్నటులే" సముద్రపు లోతులలో ఆణిముత్యాలు పుష్కలంగా వుంటాయి. ఉపరితలపు అలజడులు వానిని వెలుపలకు రానీయవు. మనసు ఆనందంలో పొంగుతూ వున్నపుడు యివి క్రమేపీ బయటకు వస్తాయి. జీవితాన్ని ఉపరితలంలో చూసే వ్యక్తులకు భిన్నత్వం కనుపిస్తుంది, సమస్యలు కనుపిస్తాయి. జీవితాన్ని లోతుగా అధ్యయనం చేయగలిగితే దానిని ప్రపంచానికి అందించగలిగితే విలువైన సందేశాలొస్తాయి. ఆధ్యాత్మిక రంగంలోనికి ప్రవేశించే వ్యక్తులకు సూక్ష్మత్వం కనుపిస్తుంది. భౌతికవాదంలో జీవించే వ్యక్తులకు స్థూలత్వం కనుపిస్తుంది. నేను ఆధ్యాత్మిక రంగంలోనికి ప్రవేశించక ముందు ప్రతిచోటా నాకు సమస్యలే కనుపించేవి. ప్రస్తుతం అంతటా పరిష్కారమే కనుపిస్తుంది.


ఒంటరిగా ఉన్నపుడు, సుదీర్ఘ మౌనంలోనికి వెళ్లినపుడు మహానుభావుల సందేశాలను చదువుతూ వున్నప్పుడు ఈ ఆణిముత్యాలు బయటకు వచ్చాయి. కాకతాళీయంగా మొదలుపెట్టాను, పరంపరగా వచ్చాయి. చిన్న పుస్తకం రూపంలోనికి మారిస్తే బాగుంటుందనిపించింది. అది కార్యరూపం దాల్చింది.

ప్రస్తుత స్పీడు యుగంలో ఎక్కువమందికి పెద్ద పెద్ద కావ్యాలు, మహానుభావుల దివ్య సందేశాలు చదివే తీరిక లేదు, ఓపిక కూడా లేదు. సరళంగా సూక్ష్మంగా వుండి చిన్న వాక్యమైనా ఎక్కువ సందేశాన్ని యివ్వగలిగితే హృదయాలను హత్తుకుంటుంది. ఆ వుద్దేశ్యంతోనే పాటలు పద్యాలుగా కాకుండా సూక్తులు, వాక్యాల రూపంలోనే వీనిని వ్రాయడం జరిగింది. ఒకేసారి గాకుండా రెండు లేక మూడుసార్లు చదివి మననం చేసుకొనగలిగితే వానిలోని గూఢార్థం స్ఫురిస్తుంది. సందేహాల నివృత్తికి సమస్యల పరిష్కారానికి ఒక్కొక్క తరుణంలో ఒక్కొక్క వాక్యం ఉపయోగపడుతుంది.

ఆధ్యాత్మిక ప్రచారంలో విప్లవాత్మక పంథాను అనుసరించాలనే ధ్యేయంతో, ధ్యానమండలిని స్థాపించడం జరిగింది. గత మూడు సంవత్సరాలుగా నిర్విఘ్నంగా కార్యక్రమాలు కొనసాగుతూ వచ్చాయి. ప్రజా సంబంధాలు పెరిగాయి. అన్ని వైపుల నుండి అనూహ్యమైన స్పందన వచ్చింది. ఆశయాలు, సంకల్పాలు, మరియు సిద్ధాంతాలు బాధ్యతాయుతంగా అందరికీ తెలియజేయబడాలనే ఉద్దేశ్యంతో ప్రచురణల విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కొన్ని పుస్తకాలను విడుదల చేయడం జరిగింది. అందులో భాగంగానే ఈ చిరుదీపాన్ని ధ్యానులకు కానుకగా అందిస్తున్నాం-

మీ భిక్షమయ్య గురూజీ

తల్లిని మించిన దైవం లేదు
ఆమే ప్రత్యక్ష దేవత,
నిరంతరం మనసులో
పూజించు, ఆరాధించు.





నిన్ను, నీ తల్లిని, కుటుంబాన్ని
పోషించేవ్యక్తి నీ తండ్రి.
ఆయన పట్ల గౌరవ భావంతో
జీవించు, వినయంగా వుండు.


చదువును మించినది సంస్కారం
అదిలేని వ్యక్తి జీవితం వాసనలేని
పుష్పం వంటిది, అది ఉన్నవ్యక్తి
జీవితం పరిమళం ఉన్న పుష్పం.





ఏమి తిన్నావన్నది ముఖ్యం కాదు,
ఎలా ఉన్నావన్నది ముఖ్యం కాదు,
ఎంత చదివా వన్నది ముఖ్యం కాదు,
నీ ద్వారా ఎంతమందికి
మేలు జరిగిందన్నది ముఖ్యం.

శీలం, సత్ప్రవర్తన, క్రమశిక్షణ
మన జీవితానికి విలువైన ఆభరణాలు
ఇవి ఉన్న వ్యక్తికి ప్రత్యేకమైన ఆస్థి
సంపద అవసరం లేదు.





ఆనందం అనేది వ్యక్తుల ద్వారా
వస్తువుల ద్వారా రాదు. నీవు
యితరులకు సహాయపడడం
ద్వారా మాత్రమే వస్తుంది.

జీవితాన్ని అన్నివిధాలా సద్విని
యోగ పరచుకొనే వాడు ఉత్తముడు.
జీవితాన్ని దుర్వినియోగపరచుకొని
నరకాన్ని సృష్టించుకొనే వాడు అధముడు.





మౌనంగా ఉన్నవ్యక్తి అందరి
హృదయాలను దోచుకుంటాడు.
నిరంతరం మాట్లాడే వ్యక్తి అందరి
నుండి దూరమవుతాడు

చదువు నుండి ఉత్తమ సంస్కారం
రావాలి, అది నీ జీవితానికి,
ఈ సమాజానికి నిరంతరం ఉపయోగ
పడుతూ జన్మకు సార్థకత ఏర్పడాలి.





ప్రపంచమే పరమాత్మ
పరమాత్మయే ప్రపంచం,
ప్రపంచానికి సేవచేస్తే
పరమాత్మకు సేవ చేసినట్లే.

బీదవారిపట్ల, అమాయకుల
పట్ల దయతో జాలిగా వుండాలి,
ధనవంతులను, విద్యావంతులను
చూసి స్ఫూర్తిని పొందాలి.





తల్లిదండ్రుల పట్ల
కుటుంబం పట్ల, సమాజం పట్ల
బాధ్యతగా జీవిస్తూ, అందరినీ
ఆకట్టుకోవాలి, ఆకర్షించబడాలి.

ప్రారంభించిన పనిని చివరి వరకూ
చేసి, ముగించి, ఫలితాన్ని అనుభ
వించేవాడు ఉత్తముడు, మధ్యలోనే
నిలిపివేసేవాడు అధముడు.





ఉత్తమమైన ఆలోచనలు
నిరంతరం శక్తినిస్తాయి
అధమస్థాయి ఆలోచనలు
శక్తిని హరించి వేస్తాయి.

వ్యక్తిగా నీవు ముందు మారాలి
ఆ తరువాత సమాజాన్ని మార్చాలి
నీవు మారకుండా సమాజాన్ని
మార్చడమంటే ఆత్మహత్యే.





సమాజం నుండి, ప్రపంచం నుండి
పకృతి నుండి నిరంతరం అన్నీ
పొందుతున్నావు, కాబట్టి నీవు కూడా
సమాజ శ్రేయస్సుకు అంకితం కావాలి.

తల్లి నీకు రక్తాన్ని మాంసాన్ని
త్యాగం చేసి జన్మ నిచ్చిందిగదా?
ఆమె ఋణం నీవు ఏ రూపంలో
తీర్చుకుంటావు; మనసులో
నిరంతరం పూజించు.





తన గొప్పతనాన్ని గుర్తించి, ఇతరులలో
కూడా గొప్పతనాన్ని గుర్తించడమే గొప్ప లక్షణం.
తన బలహీనతలతో పాటు ఇతరుల
బలహీనతలను చూడడమే అధమ లక్షణం.

నీవు మారుతూ వుంటే ప్రపంచం
కూడా మారుతున్నట్లుగా కనుపిస్తుంది.
నీవు దిగజారుతూ వుంటే ప్రపంచం
కూడా దిగజారినట్లుగా కనుపిస్తుంది.





లోపల సౌందర్యాన్ని సృష్టించుకున్న
వ్యక్తికి ప్రపంచమంతా
సౌందర్యంగా కనుపిస్తుంది.
లోపల నరకాన్ని సృష్టించుకున్న వ్యక్తికి
ప్రపంచమంతా నరకంగా కనుపిస్తుంది.

మౌనంగా వున్న వ్యక్తిలో గంభీరత
నిండుదనం, గౌరవం కనుపిస్తుంది.
ఎక్కువగా మాట్లాడే వ్యక్తిలో బలహీనత
అధమస్థాయి మనస్తత్వం కనుపిస్తుంది.





బాధ్యతగా జీవించడం ముఖ్యం కాదు,
బాధ్యతను అందరికీ పంచడం ముఖ్యం.
ఇతరులకు పంచని బాధ్యత క్రమేపీ
కరిగిపోతుంది, నీకూ ఉపయోగపడదు.

నీ శ్రేయస్సు కోరే వ్యక్తులు నిన్ను
నిరంతరం మందలిస్తూ వుంటారు,
వారిని అపార్థం చేసుకోవద్దు
వారి మాటలను తిరస్కరించవద్దు.





సత్యం అనేది అగ్నిగుండం వంటిది.
అది వెలుగు నిస్తుంది. అనుసరించక
పోతే నిన్ను దహించి వేస్తుంది.
సత్యవంతంగా జీవించు.

కులాలు, మతాలు మానవ కల్పితాలే.
దైవ నిర్ణయాలు కావు. వానిని
కలుపుకుంటేనే యోగం వస్తుంది.
విభజిస్తే వియోగం వస్తుంది.



సుఖం కన్నా కష్టం, మంచి కన్నా చెడు,
లాభం కన్నా నష్టం,విజయం కన్నా అపజయం,
పొగడ్త కన్నా విమర్శలు, మిత్రుని కన్నా శత్రువు
నీకు నిజమైన జ్ఞానాన్నిస్తాయి.

నిన్ను నీవు జయించగలిగితే
ప్రపంచాన్ని జయించినట్లే,
నిన్ను నీవు శుద్ధి చేసుకుంటే
ప్రపంచాన్ని శుద్ధి చేసినట్లే.





సోమరితనం, బద్ధకం, నిద్రమత్తు
వాయిదా వేసుకొనే లక్షణాలు
తమోగుణం. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి,
ప్రతిభ సమర్థత బాధ్యత సత్వగుణం.

మంచితనాన్ని మించింది సమర్థత,
మానవత్వాన్ని మించింది దైవత్వం,
మేధస్సును మించింది హృదయం,
మాటలను మించింది మౌనం.





నటించడం ముఖ్యం కాదు, జీవించడం ముఖ్యం.
నటించడం ద్వారా శక్తిని కోల్పోతావు,
జీవించడం ద్వారా శక్తిని పొందుతావు,
నటించడమంటే నిన్ను నీవు మోసం చేసుకోవడమే.

ఐశ్వర్య మనేది భౌతిక సంపదలో లేదు
అది మానవ సంపదలో వుంటుంది.
ఇతరుల హృదయాలలో చిరస్థాయిగా
నిలచే వ్యక్తి నిరంతరం ఐశ్వర్యవంతుడే.





మాటల ద్వారా ఘర్షణ పెరుగుతుంది
మౌనం ద్వారా ఐకమత్యం పెరుగుతుంది.
అతిగా మాట్లాడవద్దు, అనవసరంగా
శక్తిని కోల్పోవద్దు; నిండుదనంతో జీవించు.

ఆనందం, నిండుదనం, సాత్వికత, సేవాభావం
లతో జీవించే వ్యక్తి ప్రపంచానికి చక్రవర్తి.
అసంతృప్తి, లోటు, రజసికత్వం, స్వార్థంలతో
జీవించే వ్యక్తి ప్రపంచానికి బానిస.





వ్యసనాలకు అలవాటు పడ్డ వ్యక్తులు
అందరి దృష్టిలో చులకనగా కనుపిస్తారు.
శీలం, క్రమశిక్షణ, సత్యవంతమైన జీవితాన్ని
కొనసాగించేవారు అందరికీ ఆదర్శం అవుతారు.

మానసికంగా ఎదగని వ్యక్తి ప్రపంచానికి
నిరంతరం సమస్యలను ఇస్తూ వుంటాడు.
మానసికంగా ఎదిగిన వ్యక్తి ప్రపంచానికి
నిరంతరం పరిష్కారం ఇస్తూ వుంటాడు.





చెప్పడం చాలా సులభం,
ఆచరించడం చాలా కష్టం.
ఆచరణ లేని బోధన
పరిమళం లేని పుష్పం.

If Wealth is lost nothing is lost,
If Health is lost something is lost,
If Character is lost everything is lost,
Maintain sound character.





వ్యసనాలు మనిషిని పతనం చేస్తాయి
బాధ్యతా రాహిత్యంగా తయారు చేస్తాయి,
వ్యసనాలు లేని వ్యక్తి అమాయ కుడైనా
సమాజానికి నిరంతరం మేలు చేస్తాడు.

యోగమంటే నిరంతరం కళ్ళుమూసుకొని
వుండడం కాదు. కుటుంబం పట్ల
సమాజం పట్ల, ప్రపంచం పట్ల
బాధ్యతాయుతంగా జీవించడమే.





ప్రపంచంలో జరిగే ప్రతి సంఘటన
నీకు సందేశాన్నిస్తుంది. గురువులు
వ్యక్తులు కాదు, ప్రపంచపు సంఘటనలే.
అవి నీకు పుష్కలంగా లభ్యమవుతాయి.

ఒక వ్యక్తిని నేడు ద్వేషిస్తున్నావంటే
ఒకప్పుడు నీవు ప్రేమించే వుంటావు
ప్రేమ, ద్వేషం ఒకే నాణానికి
బొమ్మా బొరుసు వంటివి.





అప్పుడప్పుడు లోతైన మౌనానికి
వెళ్తూ వుండడం చాల అవసరం.
దాని ద్వారా మానసిక వత్తిళ్లు
తొలగిపోతాయి. ప్రశాంతత వస్తుంది.

నీ గురించి నీవు ఎక్కువగా చెప్పకోవద్దు,
ఇతరులు చెప్పకొనే విధంగా ప్రవర్తించు
నీవు ఎక్కువగా చెప్పకోవడం అంటే,
నీ మీద నీకు నమ్మకం లేనట్లే.





తన మీద తనకు విశ్వాసమున్నవాడు
భగవంతుణ్ణి పిలిపించుకుంటాడు.
తనమీద తనకు నమ్మకం లేనివాడు
భగవంతుని కొరకు పరుగెత్తుతాడు.

విశ్వాసం నుండి భక్తి
భక్తి నుండి ప్రేమ
ప్రేమ నుండి దైవత్వం
దైవత్వం నుండి విశ్వతత్వం వస్తాయి.





సత్యం అనేది వజ్రాయుధం వంటిది,
అది ఉన్న వ్యక్తికి ఎదురు వుండదు.
అబద్ధం అనేది దుర్వాసన వంటిది
అది వున్న వ్యక్తికి విలువ వుండదు.

మూర్ఖుడు ఇంటికే పరిమితం,
రాజు రాజ్యానికే పరిమితం,
పండితుడు ప్రపంచానికే పరిమితం,
భగవంతుడు విశ్వమంతటకీ వ్యాపితం.





అమాయకంగా వున్న వ్యక్తి తప్పచేస్తే క్షమించవచ్చు
అన్నీ తెలిసిన వ్యక్తి తప్ప చేస్తే క్షమించ వద్దు.
తెలియక తప్పలు చేసేవాడే అమాయకుడు
తెలిసి తప్పలు చేసేవాడే మూర్ఖుడు.
అమాయకుణ్ణి మార్చవచ్చు కాని మూర్ఖుణ్ణి మార్చలేం.

There is no execuse for indiscipline,
There is no excuse for inefficiency,
There is no excuse for ignorance,
There is no excuse for poor performance.





తెలివైన వ్యక్తి శారీరక సుఖానికి
ఇంద్రియాల వినోదానికి ప్రాధాన్యతనిస్తాడు,
గొప్ప వ్యక్తి శీలానికి, సత్ప్రవర్తనకు
క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తాడు.

భయం, పిరికితనం ప్రపంచంతో
వున్న బంధాన్ని తెలియజేస్తాయి.
ధైర్యం ఆత్మవిశ్వాసం ప్రపంచంతో
ఉన్న బాధ్యతను తెలియ జేస్తాయి.





ఈనాటి నేరస్తుడే రేపటికి యోగి కావచ్చు,
పరివర్తన ద్వారా మాత్రమే యోగం సిద్ధిస్తుంది.
తప్పలు చేయడం మానవ సహజం, కాని
పరివర్తన చెందడం ఎంతో అవసరం.

సెక్స్ కోసం పరితపించేవాడు శూద్రుడు,
డబ్బుకోసం ఆరాటపడేవాడు వైశ్యుడు,
గుర్తింపు కోసం వెంపర్లాడేవాడు క్షత్రియుడు,
విశ్వ శ్రేయస్సు కోసం జీవించే వాడు
బ్రాహ్మణుడు.





Every secret is told,
Every crime is punished,
Every virtue is rewarded,
But in silence and certainity.


దేని కోసం ఈ పరుగు
ఎవరి కోసం ఈ ఆరాటం
ఎక్కడికి ఈ ప్రయాణం
ఏమి సాధించాలని ఈ ఘర్షణ.





సంతృప్తి లేకుండా సాధన రాదు,
సాధన లేకుండా మార్పు రాదు,
మార్పు లేకుండా స్వేచ్ఛరాదు,
స్వేచ్ఛ లేకుండా ఆరోగ్యం రాదు.

బాధ్యతను మించిన ఐశ్వర్యం లేదు,
బాధ్యతను మించిన అదృష్టం లేదు,
బాధ్యతను మించిన ఆనందం లేదు,
బాధ్యతను మించిన స్వర్గం లేదు.





పుస్తకాలు చదవడం ద్వారా
బాహ్యపరమైన జ్ఞానం వస్తుంది,
నిన్ను నీవు చదవడం ద్వారా
ఆత్మ జ్ఞానం వస్తుంది.

నీవు ఎదుగుతూ వుంటే
అందరూ నీ వాళ్ళలాగా కనుపిస్తారు.
నీవు దిగజారుతూ వుంటే
అందరూ పరాయి వాళ్ళలాగా కనుపిస్తారు.





అనుకరించడం అజ్ఞానం,
అనుసరించడం విజ్ఞానం.
అనుకరించే వ్యక్తి నకిలీ అవుతాడు,
అనుసరించే వ్యక్తి వారసుడవుతాడు.

ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకొనేవాడు జ్ఞాని,
అవకాశం పోయిన తరువాత బాధపడే వాడు అజ్ఞాని.
అవకాశం పోయిన తరువాత తిరిగిరాదు
వచ్చిన ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకో.





సత్యవంతంగా జీవించే వ్యక్తికి
కృతయుగం కనుపిస్తుంది.
అధికారం కోసం ప్రాకులాడే వ్యక్తికి
త్రేతాయుగం కనుపిస్తుంది.
డబ్బుకోసం పరితపించే వ్యక్తికి
ద్వాపరయుగం కనుపిస్తుంది.
కామం కోసం ఆరాటపడే వ్యక్తికి
కలియుగం కనిపిస్తుంది.

జీవుడు వేరు దేవుడు వేరూ అనేది ద్వైతం,
జీవుడు దేవుని ప్రతిరూపం అనేది విశిష్టాద్వైతం,
నేనే సాక్షాత్తూ భగవంతుణ్ణి అనేది అద్వైతం,
అద్వైతం నుండి ఆధ్యాత్మికత వస్తుంది.





శరీరం సుఖాన్ని కోరుకుంటూ వుంటుంది,
ఇంద్రియాలు వినోదం
కోసం ఆరాటపడతాయి,
అటువంటి వ్యక్తికి ఆత్మస్థితి వుండదు,
ఆత్మస్థితి లేని వ్యక్తికి ఆనందం వుండదు.

విమర్శించే వ్యక్తి దిగజారతాడు,
విశ్లేషించే వ్యక్తి ఎదుగుతాడు,
విమర్శలో విషం వుంటుంది,
విశ్లేషణలో అమృతం వుంటుంది.





విమర్శలు నీ పటుత్వానికి పరీక్షలు
అవి ఎక్కువగా రావడం సహజం.
అవి లేకపోతే ఎదగడం కష్టం
వానిని అధిగమించడం అవసరం.



సైన్సు మాత్రమే వుండి ఆధ్యాత్మికత లేకపోతే
ఆత్మహత్యా సదృశ్యం అవుతుంది.
ఆధ్యాత్మికత ఒక్కటే వుండి సైన్సు
లేకపోతే అసంపూర్ణం అవుతుంది.



వ్యక్తి సంస్కారం నుండి కుటుంబం
సంస్కరింపబడుతుంది,
కుటుంబ సంస్కారం నుండి సమాజం
సంస్కరింపబడుతుంది,
సమాజ సంస్కారం నుండి ప్రపంచం
సంస్కరింపబడుతుంది,
సంస్కారం అనేది వ్యక్తితో
ప్రారంభమై ప్రపంచానికి వ్యాపించాలి.



దృక్పథం అనేది ఒక వరం.
అది వుండడం ఎంతో ఉత్తమం.
దృక్పథంతో జీవించే వ్యక్తికి
విశ్వమంతా నాది అనే
భావన వుంటుంది.



జీవితం పట్ల అవగాహన లేని వ్యక్తి
జీవితాన్ని దుర్వినియోగం పరచుకుంటాడు
జీవితం పట్ల అవగాహన ఉన్న వ్యక్తి
జీవితాన్ని సద్వినియోగ పరుచుకుంటాడు.

ఆణిముత్యాలు పూజ్యశ్రీ భిక్షమయ్య గురూజీ



ఆదుర్దాగా, అయిష్టంగా, వత్తిడిగా
పనిచేయడమే కర్మ బంధం
ఆనందంగా, ఆటలాగా, పాటలాగా
పనిచేయడమే కర్మయోగం.



జీవితాన్ని ఉపరితలంలో చూసే వ్యక్తికి
నిరంతరం సమస్యలు కనుపిస్తాయి.
జీవితాన్ని లోతుగా అధ్యయనం చేసే వ్యక్తికి
నిరంతరం పరిష్కారాలు కనుపిస్తాయి.



ఎవరైతే నిన్ను బలోపేతం చేస్తారో
వారే నీకు గురువు, దైవం.
ఎవరైతే నిన్ను బలహీన పరుస్తారో
వారే నీకు శత్రువు, రాక్షసుడు.




సుఖపడే వ్యక్తి జీవితం అమృతంలాగా
భ్రమింపజేస్తుంది; విషంతో అంతమౌతుంది.
కష్టపడే వ్యక్తి జీవితం విషంలాగా
భ్రమింప జేస్తుంది, అమృతంతో అంతమౌతుంది.




ప్రతి బంధంలోను బాధ వుంటుంది,
ప్రతి మంచిలోనూ చెడు వుంటుంది,
ప్రతి విజయంలోనూ గర్వం వుంటుంది,
ఒకటి మరొక దానికి నాంది అవుతుంది.

కరెన్సీ కట్టలలో చట్టపు విలువ వుంటుంది,
నైతిక విలువ వుండదు,
బంగారంలో మానవ విలువ వుంటుంది,
రసాయనిక విలువ వుండదు.



చదవడం ముఖ్యం కాదు మార్పు ముఖ్యం
చదివే కొలది జ్ఞానం పెరుగుతుంది
జ్ఞానం పెరిగే కొలది అహంకారం పెరుగుతుంది
మార్పు కలిగే కొలది దైవత్వం పెరుగుతుంది.

ప్రపంచానికి విలువ నిచ్చేవాడు
తన విలువను మరచిపోతాడు.
తన విలువను పెంచుకొనేవాడు
ప్రపంచానికి విలువ నివ్వడు.





ప్రపంచం లోనికి పరుగెత్తేవాడు భోగి;
చివరకు రోగి అవుతాడు,
తన లోనికి తాను పయనించే వ్యక్తి యోగి,
చివరకు భగవంతుడౌతాడు.

కోరికలతో జీవించే వ్యక్తికి సేవాభావం వుండదు.
సేవాభావంతో జీవించే వ్యక్తికి కోరికలు వుండవు
కోరికలు లేని వానికి కోపం వుండదు
అతడు నిరంతరం ఆనందంతో జీవిస్తాడు.




కోరికలు తీరని వ్యక్తికి అసంతృప్తి కలుగుతుంది,
అసంతృప్తి నుండి విపరీతమైన కోపం వస్తుంది,
కోపంతో జీవించే వ్యక్తికి జ్ఞాపకశక్తి నశిస్తుంది,
జ్ఞాపకశక్తి కోల్పోయిన వ్యక్తి సర్వనాశనమవుతాడు.



ప్రపంచం పాము పడగ వంటిది
నీడనిస్తుంది కాని
గమనం కోల్పోతే కాటేస్తుంది
దానిని లొంగతీసుకోవాలి
కాని దానికి లొంగకూడదు.

ఎదగడం చాలా కష్టం,
పడిపోవడం చాలా సులభం.
గమనాన్ని కోల్పోయే వ్యక్తి
పడిపోవడం చాలా సులభం.





నీలో విలువైన జ్ఞానం వుంటే
అందరూ నీ వద్దకు వస్తారు.
నీలో జ్ఞానం లేకపోతే
నీవు పిలిచినా ఎవ్వరూ రారు.


ఎదిగే వ్యక్తికి ప్రారంభంలో
అన్నీ అవరోధాలు కనుపిస్తాయి
ఎదిగిన తరువాత అవి అన్నీ
అనుభవాలుగా ఉపయోగపడతాయి.





ప్రతి కష్టం ఒక అదృష్టమే
దానిని సద్వినియోగ పరచుకోగలగాలి
ప్రతి నష్టం ఒక అనుభవమే
దానిని అధిగమించగలగాలి.

ఏ వ్యక్తి వల్ల నీకు శక్తిరాదు
ఏ వ్యక్తి వల్ల నీకు శక్తిపోదు
నీకు స్వశక్తి వుంటే చాలు
అదే నీకు నిరంతరం పెట్టుబడి.





అహంకారం అనేది అన్ని అనర్థాలకు మూలం
అది ఉన్న వ్యక్తికి మనశ్శాంతి ఉండదు.
యోగులు అహంకారం ఏర్పడకుండా జీవిస్తారు
సామాన్యులు అహంకారాన్ని ఏర్పరచుకుంటారు.

గతం అనేది చనిపోయిన శవం లాంటిది, తిరిగిరాదు
భవిష్యత్తు పుట్టని బిడ్డలాంటిది,
మన చేతులలో లేదు
వర్తమానం మాత్రమే వాస్తవం.
దానిని సమూలంగా అనుభవించడమే యోగం





తపించే వాడే తపస్వి,
మననం చేసుకునే వాడే ముని,
జ్ఞానం కోసం ఆరాటపడేవాడే జిజ్ఞాసువు,
మోక్షం కోసం పరితపించే వాడే ముముక్షువు.

జ్ఞానం ఒక్కటే వుండి వైరాగ్యం
లేకపోతే అహంకారం పెరుగుతుంది,
వైరాగ్యం వుండి జ్ఞానం లేకపోతే
సోమరితనం పెరుగుతుంది.




ఆరోగ్యవంతుడైన పురుషుడు
అంగసౌష్టవంగల స్త్రీ
ప్రకృతి వరప్రసాదాలు,
అవే మానవ సౌభాగ్యాలు.





మానవ జీవితం ద్వంద్వాల మయం,
ఒకటే కావాలి అనుకోవడం అజ్ఞానం,
రెండింటినీ కలిపి చూడడమే విజ్ఞానం,
ఒకటి ఉంటే పాక్షికం, రెండూ కలిస్తే సంపూర్ణం.

ఉన్నదానిని అణచుకోవద్దు,
లేని దానిని పెంచుకోవద్దు,
ఉన్నది ఉన్నట్లుగా జీవించు.
అదే సహజత్వం మరియు సమత్వం.






సిద్ధాంతాలు పరిమిత స్థితులు,
అవి పాక్షికతకు చిహ్నాలు,
సత్యాన్ని అణచి వేస్తాయి,
సమగ్రతకు అవరోధాలు.

మనసు పవిత్రంగా వుంటే
ఆలోచనలు పవిత్రంగా వుంటాయి,
మాటలు కూడా స్పష్టంగా వుంటాయి,
చేస్తున్న పనులు కూడా ఔన్నత్యంగా వుంటాయి.





ధనం మీద మమకారం,
కులాసాల వ్యామోహం,
సదా నిన్ను పీడించును,
బొమ్మలాట లాడించును.



ఆశించి జీవించే వ్యక్తిలో
నటన వుంటుంది,
ఆశించకుండా జీవించే వ్యక్తిలో
ఆత్మీయత వుంటుంది.

చేస్తున్న ప్రతి పనీ ఫలాన్నిస్తుంది
ఉత్తమమైన కర్మలు ఉత్తమ ఫలితాన్ని
చెడు కర్మలు చెడు ఫలితాన్నిస్తాయి
కర్మఫలాన్ని తప్పక అనుభవించవలసిందే!



ఏదీ నీది కాదు, ఎవరూ నీ వారు కాదు
కాని అంతా నాది అందరూ
నా వారు అనిపిస్తుంది
మాయలో ఉన్న వ్యక్తికి సత్యం గోచరించదు
మాయను వదలినప్పడే
సత్యం బయటపడుతుంది.



సృష్టిని బట్టి స్థితి ఉంటుంది,
స్థితిని బట్టి లయ వుంటుంది,
సృష్టిలో పొరపాటు జరిగితే
స్థితి లయలు కూడా గాడితప్పతాయి.



పరబ్రహ్మ స్థితికి చేరడానికి అన్నీ కావాలి
చేరిన తరువాత ఏమీ అవసరం వుండదు.
నియమాలు కేవలం తాత్కాలికమే
అవి అవసరం లేని స్థితికి
ఎదగడం కోసం నీకు కావాలి.



ప్రతి పదార్థంలో చైతన్యం వుంటుంది
చైతన్యం గోచరించాలంటే పదార్థం కావాలి
పదార్థానికి విలువ రావాలంటే చైతన్యం కావాలి
రెండూ కలసి వుంటాయి, ఒంటరిగా వుండవు.



ప్రపంచం వెంట పడినంత కాలం
మనశ్శాంతి వుండదు.
ప్రపంచాన్ని వదలి నీలోకి
పయనిస్తే ప్రశాంతత వుంటుంది.
పట్టుకుంటే సమస్య, వదిలేస్తే పరిష్కారం
పరిష్కారం కావాలంటే
ప్రపంచాన్ని వదలి వేయాలి.



ఒక వస్తువు లేనపుడు ఒక వ్యక్తి లేనపుడు
కొరత అనిపిస్తుంది.
అవి ఉన్నప్పడు బరువు లేక భారమనిపిస్తుంది,
అందుకే ఉన్న దానిపట్ల సంతోషం వద్దు,
లేని దానిపట్ల బాధవద్దు.




మానవుడు విశ్వానికి ప్రతిరూపం,
విశ్వంలో ఏముందో మానవునిలో అదే వుంది.
మానవుడు విశ్వం నుండి వచ్చాడు,
మరలా విశ్వంలోనికి వెళతాడు.



నీ వద్ద ఏమి ఉన్నది అనేది ముఖ్యం కాదు
ప్రపంచానికి ఏమి అవసరం అనేది ఆలోచించాలి
నీ వద్ద ఎంత ఉన్నా అది ప్రపంచానికి
అవసరం లేకపోతే, ఉన్నా లేనట్లే

ఐశ్వర్యం అనేది మానసిక స్థితి,
భౌతిక సంపదలో లేదు.
ఉంది అనేది కేవలం నీ భావనే
లేదు అనేది కూడా నీ భావనే.





నీవు ఎంత ఇస్తే అంత వస్తుంది
ఇవ్వడం నీ ధర్మం, వచ్చే దానిని
గురించి ఈ ప్రపంచంలో
ఎవ్వరూ ఆపలేరు,
ఇస్తూ వుంటే వస్తూ వుంటుంది.

ఈ తరంలో అనుభవించాలి
అనుకోవడం స్వార్థం,
భావితరాలకు అందించాలి
అనుకోవడం ఔన్నత్యం.
తాత్కాలిక ప్రయోజనం కంటే
శాశ్విత పరిష్కారం ముఖ్యం.





వైరాగ్యమంటే ప్రపంచాన్ని వదలడంకాదు
ప్రపంచం పట్ల నీ భావాన్ని మార్చుకోవడం
భౌతికంగా జీవించాలి,
మానసికంగా వదలి వేయాలి
ఎవ్వరినీ మోయకూడదు,
దేనిలోను ఇరుక్కొనకూడదు.

ఆధ్యాత్మికత మానవులకు దూరంగా
వుండకూడదు ప్రజల్లోకి రావాలి
ప్రపంచంలోనికి ప్రవేశ పెట్టబడాలి
అప్పడే దానికి విలువ వస్తుంది.





చట్టం, న్యాయం వంటివి కేవలం
మేధావి వర్గం కోసం ఏర్పరచబడిన
భద్రతా కవచాలు. ధర్మం, సత్యం ల
ఆచరణలకు అవి అవరోధాలు.

తామసికుణ్ణి అందరూ భయపెడతారు,
రజసికుణ్ణి రెచ్చగొడతారు,
సాత్వికునకు లొంగిపోతారు.
సాత్వికతలో ఉన్న వ్యక్తి సమాజానికి వరం.





ప్రతి ప్రశ్నలో సమాధానం వుంటుంది,
ప్రతి సమస్యలో పరిష్కారం వుంటుంది,
ప్రశ్న సమాధానం సమస్య పరిష్కారాలు
ఒకే నాణేనికి బొమ్మా బొరుసులు.

ప్రపంచంలో నీకు సమస్య కనుపిస్తుందంటే
అది ప్రపంచపు లోపం కాదు, నీ దృష్టిలోపం,
నీవు మానసికంగా ఎదిగితే
పరిష్కారం కనుపిస్తుంది,
మానసికంగా కుంచించుకుంటే
సమస్య కనుపిస్తుంది.





సంపద వారసులచే హరింపబడుతుంది
అందం ముసలితనంచే కరిగిపోతుంది
పదవి, వ్యామోహులకు చేరుతుంది
చివరకు నీకు మిగిలేది శూన్యమే.

ఈ సృష్టిలో ఏదీ ఆకస్మికంగా జరుగదు,
ముందు నిర్ణయించబడుతుంది,
ఆ తదుపరి అమలు జరుగుతుంది.
నీ జీవితంలో కూడా ముందు
నిర్ణయింపబడిందే జరుగుతుంది తప్ప
ఆకస్మికంగా జరుగదు.





అన్ని ఆత్మలు అద్దాల వలె
ఒకే రకంగా వుంటాయి,
వానిని కప్పి వున్న మురికి మాత్రం
ఒకే రకంగా వుండదు.
మురికిని కడిగి, వేస్తూ వుంటే
అద్దం శుభ్రపడుతుంది.
అప్పుడు ప్రపంచమనే ప్రతిబింబం
స్పష్టంగా కనుపిస్తుంది.

భౌతిక సంపద యిస్తూ వుంటే
తరుగుతూ వుంటుంది,
ఆత్మజ్ఞానం యిస్తూ వుంటే
పెరుగుతూ వుంటుంది,
స్థూలత్వానికి విలువ
తక్కువ జడత్వం ఎక్కువ,
సూక్ష్మత్వానికి పరిమాణం తక్కువ
వ్యాపకత్వం ఎక్కువ.





విగ్రహాలన్నీ మానవ కల్పితాలే, వ్యక్తులు కాదు,
అవి కేవలం వూహా చిత్రాలు మాత్రమే,
నిగ్రహం రావాలంటే విగ్రహం కావాలి,
ఆధారంతో నిరాధారానికి వెళ్లాలి.

ఆణిముత్యాలు పూజ్యశ్రీ భిక్షమయ్య గురూజీ

అహంకారాన్ని కరిగించుకుంటే
చిత్తం శుద్ధి అవుతుంది
బుద్ధి సమత్వంలో వుంటుంది,
మనసు ప్రశాంతంగా వుంటుంది
ఇంద్రియాలు అదుపులో వుంటాయి,
పంచప్రాణాలు సమానంగా పనిచేస్తాయి.
అటువంటి వ్యక్తికి ఆత్మస్థితి వస్తుంది,
అతడే సాక్షాత్తు భగవంతుడు.





విత్తనం లేకుండా మొక్కరాదు
మొక్క లేకుండా చెట్టు, ఫలాలు రావు
నీలో కూడా ముందు విత్తనం వుంటుంది
అది తరువాత ఫలాలను ఇస్తుంది,
మంచి విత్తనాల ద్వారా
మంచి ఫలాలు, చెడు విత్తనాలు ద్వారా
చెడు ఫలాలు వస్తాయి.

పడిపోవడం ఎప్పుడూ ఓడిపోవడం కాదు,
నీవు పైకి లేస్తూ వుంటే
విజయం నీకు దగ్గరవుతుంది.
ఆ విజయపథంలో గాయాలు అనివార్యం.
బలహీనుడు గాయాలకు భయపడి
రంగం నుండి తప్పకుంటాడు,
బలవంతుడు గాయాల నుండి
పాఠాలు నేర్చుకొని ధైర్యంగా ముందుకు వెళతాడు.
నది లోయలో వేగంగా ప్రవహిస్తుంది,
అలాగే గాయాల ద్వారానే విజయం త్వరగా వస్తుంది.





The greatest benefactor to this world is a spiritual teacher rather than a millinier who can donate lacks of rupees for food and clothes of poor and needy.



భగవంతుడు వ్యక్తి కాదు శక్తే
అది బయటలేదు, నీలోనే వుంది
వ్యక్తిగా వూహించినంత కాలం
నీకు శక్తి గోచరించదు.

జరిగిన ప్రతి క్షణాన్ని అనుభవంగా తీసుకో
జరగబోతున్న ప్రతి క్షణానికి పునాది వేసుకో
కాలం ఎంతో విలువైనది,
దానిని సద్వినియోగపరచుకో
వృధాచేసుకోవడమంటే నష్టపోవడమే.



భౌతికవాదం నుండి విడుదలై
మానవతావాదనకు,
మానవతా వాదం నుండి క్రమేపీ నైతిక వాదానికి,
నైతిక వాదం నుండి క్రమేపీ దైవత్వానికి,
దైవత్వం నుండి ఆధ్యాత్మికతకు
అంచెలంచెలుగా మారాలి.



స్వర్గం, నరకం దురదృష్టం, అదృష్టం
నీ మేధస్సు నుండే ఉత్పన్నమౌతాయి.
బయట నుండి రావు, ఎవ్వరూ నీకు ఇవ్వరు
నీవు స్వయంగా ఏర్పరచుకొనవలసిందే.

Samadhi is to be practised
to remove lethargy in life,
to remove confusion in life,
to remove psycho-somatic problems in life.



గొప్పవ్యక్తి నిండు నూరేళ్ల
జీవితాన్ని కోరుకుంటాడు,
ప్రకృతి అతని కోరికను నెరవేరుస్తుంది.
సాధారణ వ్యక్తి నిత్యం
భయపడుతూ వుంటాడు,
అందుకే అతని జీవితం
మధ్యలోనే రాలిపోతుంది.





ఉదరపోషణార్థం యితరుల సిద్దాంతం
బోధించేవాడు ఉపాధ్యాయుడు
ప్రపంచ మెప్పులకోసం, పేరు ప్రతిష్టల కోసం
బోధించే వాడు పండితుడు
వ్యక్తి మోక్షం కోసం కఠోరంగా
సాధన చేసేవాడు సాధకుడు
వ్యక్తి మోక్షంతో పాటు సమాజానికి
విముక్తి కలిగించేవాడే సద్గురువు.


నిరంతరం తపన ఆరాటం వుండాలి
అదే తపస్సు, తపస్సుతో ఉన్న వ్యక్తికి
తామసికం ఉండదు, తపస్సు ద్వారా
మానవుడు సాధించలేనిది వుండదు.



Woman loves psychic beauty,
Man loves physical beauty,
Woman is having mental power,
Man is having muscle power.

గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలు చదవాలి,
వారిని నిరంతరం ధ్యానిస్తూ వుండాలి,
అప్పడే వారి లక్షణాలు మనకు వస్తాయి,
ధ్యానంలో ఎవరినైనా
ఆవాహనం చేసుకొనవచ్చు.





వ్యక్తి సమస్యలకు, సామాజిక సమస్యలకు
ప్రపంచ సమస్యలకు ఆధ్యాత్మికత ఒక్కటే
పరిష్కారం. ఎవరు ఎక్కడ తిరిగినా చివరకు
ఈ మార్గానికి రావలసిందే. కొందరు ముందు వస్తారు
మరి కొందరు ఆలస్యంగా వస్తారు.



If Woman is educated, whole family is educated,
If Woman is cultured, whole family is cultured
If Woman is disciplined, whole family is disciplined
If Woman is powerful, whole family is powerful



ప్రతి వ్యక్తికీ త్రిగుణాలు అవసరమే,
సత్వగుణంలో నిర్ణయాలు తీసుకోవాలి,
రజో గుణంలో కష్టించి పనిచేయాలి,
తమోగుణంలో విశ్రాంతి తీసుకోవాలి.




కాంతా కనకాలే కలహాలకు మూలం
అధమస్థాయి మనస్తత్వంతో జీవించేవారు
డబ్బుకోసం, సెక్స్ కోసం నిరంతరం
పరితపిస్తూ వుంటారు.
వారికి మనశ్శాంతి వుండదు.



ధర్మపథంగా జీవిస్తూ
అర్థకామాలు అనుభవించాలి
చివరకు మోక్షప్రాప్తి లభిస్తుంది
ధర్మాన్ని వదలి అర్థకామాలలో
మునిగిన వ్యక్తికి మోక్షం రాదు.



తృప్తి, అనుభూతి, సంతోషం అనేవి
బాహ్యపరమైన వస్తువుల ద్వారా,
సంఘటనల ద్వారా
వ్యక్తుల ద్వారా వస్తాయి.
కాని ఆనందం అనేది
కారణం లేకుండా మనసులో పొంగుతుంది.



సంపూర్ణ ఆరోగ్యం రావాలంటే
సంస్కారాలు కరిగిపోవాలి.
సంస్కారాలు కరిగి పోవాలంటే
సమాధి అవసరం.
సమాధి కొనసాగిస్తూ వుంటే
గత జీవితపు చెడు సంస్కారాలు
కూకటివేళ్లతో సహా తొలగించబడి
నూతన వ్యక్తిత్వం వస్తుంది.



ప్రంచంలో నీవు దేనికొరకైతే పరితపిస్తున్నావో
అది నీకు లభించదు
నీలోనికి నీవు పయనిస్తూ
నిండుదనంతో జీవిస్తున్నపుడు
నీవు వద్దనుకున్నా అది నీ వద్దకు చేరుతుంది
దేని కొరకు ఆరాటపడవద్దు,
సాధన మాత్రం కొనసాగించు.



అహంకారం అనేది మనసు
చుట్టూ ఏర్పడే మాయ పొర
అది వయసు పెరిగే కొలది
గట్టిపడుతూ వుంటుంది.
అహంకారం ఉన్నవ్యక్తి తన పరిధిలోనికి
ఎవ్వరినీ ఆహ్వానించడు,
తాను ఎవ్వరితోనూ మనస్ఫూర్తిగా కలవడు.

నిన్ను విమర్శిస్తున్నారంటే
ప్రోత్సహిస్తున్నారని గుర్తుంచుకోండి,
నిన్ను అణచి వేస్తున్నారంటే
ఎదిగేటట్లు చేస్తున్నారని భావించండి,
నిన్ను వ్యతిరేకిస్తున్నారంటే
అనుకూలతను సృష్టిస్తున్నారని ఆలోచించండి.
నిన్ను నిందిస్తున్నారంటే
పరివర్తన చెందిస్తున్నారని తెలుసుకోండి.





ఒకటి పోగొట్టుకుంటే మరొకటి వచ్చి వుంటుంది,
ఒకటి వచ్చిందంటే మరొకటి పోయి వుంటుంది,
వచ్చింది స్థూల రూపంలో వుంటే పోయింది
సూక్ష్మరూపంలో వుంటుంది
ఈ ప్రపంచంలో ప్రతిదీ భర్తీ చేయబడుతుంది.

సమత్వమైన బుద్ధిని కలిగి వుండడమే సమాధి
సహజంగా జీవించడమే సమాధి
సమదృష్టితో ప్రపంచాన్ని చూడడమే సమాధి
సత్యవంతగా జీవితాన్ని కొనసాగించడమే సమాధి.






పగలు సూర్యుడు ఉన్నంత వరకు నిద్రపోరాదు
అది కూడా భోజనం తరువాత నిద్ర చాల ప్రమాదం
తామసికం పెరుగుతుంది,
నాడీ కణాలు బలహీనమౌతాయి
అలాగే పగలు భార్యాభర్తలు
సెక్స్‌లో పాల్గొంటే మానసిక
అంగవైకల్యం గల సంతానం ప్రాప్తిస్తుంది.

Attachment is the mother of misery,
sorrow, suffering and disease.
Attached mind is a slavery mind
It can create slaves. It can't achieve anything



రాత్రి 6 నుండి 9 మధ్య కర్మకాలం, పనిచేయాలి
9 నుండి 12 మధ్య భక్తికాలం
పారాయణం చేయవచ్చు,
భార్యాభర్తలు సంసార జీవితం చేసుకోవచ్చు
12 నుండి 3 మధ్య జ్ఞానకాలం
కుప్పలు కుప్పలుగా ఆలోచనలు వస్తాయి.
3 నుండి 6 మధ్య బ్రహ్మముహూర్తం,
సాధనకు ఎంతో అనుకూలం.






వంకాయలో Ceratine అనబడే
విషపదార్థముంటుంది,
Hypothalamas దెబ్బతింటుంది.
వేపుళ్లలో acroline అనబడే
విషపదార్థం వుంటుంది.
వండేవారికి కళ్లకు,
తినే వారి ఉదరానికి ప్రమాదం.
మాంసంలో Xanthine అనబడే
విషపదార్థాముంటుంది,
జీర్ణవ్యవస్థ దెబ్బతింటుంది.

మానసికంగా ఎదగని వ్యక్తి
ప్రాపంచిక విషయాల కొరకు,
ప్రపంచమందలి వస్తువుల కొరకు,
అధికారం కొరకు,
సంపద కొరకు ఆరాటపడతాడు.
మానసికంగా ఎదిగిన వ్యక్తికి
అవి అన్నీ అవసరం లేకుండా పోతాయి,
అప్పుడే అవి లభిస్తాయి.
కాని వాని వల్ల బంధమే
తప్ప ప్రయోజనం వుండదు.



ఆధ్యాత్మికంగా ఎదిగిన వ్యక్తి
అన్ని సిద్ధాంతాలను,
మతాలను కులాలను
ప్రాంతాలను, పార్టీలను గౌరవిస్తాడు.
అందువలననే
అతనిలో నిండుదనం,
పరిపూర్ణత్వం వుంటుంది.





ఏదీ శాశ్వితం కాదు, ప్రతిదీ తాత్కాలికమే
ఎవ్వరూ శాశ్వితం కాదు
ఒంటరిగా వెళ్లవలసిందే
ఏదీ నీదికాదు ఒట్టి చేతులతో పోవలసిందే
ఉన్నదీ నీది కాదు, లేనిది రానిది నీది కాదు.

మనసు నిన్ను ఎప్పడూ
ఆటలాడిస్తూ వుంటుంది
నాది అనిపిస్తుంది,
నా వాళ్లు అనిపిస్తుంది
నాకు కావాలి అనిపిస్తుంది,
నేను ఫలానా అనిపిస్తుంది
ఇది కేవలం నీ భ్రమే,
మనసు యొక్క గారడీ మాత్రమే.





శరీరం సుఖాన్ని కోరుతూ వుంటుంది,
ఇంద్రియాలు వినోదం కొరకు
పరితపిస్తూ వుంటాయి,
అటువంటి వ్యక్తికి ఆత్మస్థితిరాదు,
ఆత్మ స్థితిలేని వ్యక్తికి ఆనందం రాదు.

నీవు గాఢ షుషుప్తిలో ఉన్నప్పడు నీలో,
పరిసరాలలో ఏమి జరుగుతుందో తెలియదు
నీవు స్వప్నావస్థలో ఉన్నపుడు నీలో జరిగేది
మాత్రమే తెలుస్తుంది పరిసరాలలోనిది తెలియదు.
నీవు జాగ్రదావస్థలో ఉన్నపుడు పరిసరాలలోనివి
మాత్రమే తెలుస్తాయి. నీలోనిది తెలియదు
నీవు జ్ఞానావస్థలో ఉన్నప్పడు
నీలోనిది విశ్వంలోనిది సంపూర్ణంగా తెలుస్తుంది





తాను ఏమిటి అనేది తెలియని స్థితి పసిబిడ్డది,
మనసు ఎదగలేదు.
తాను ఏమిచేస్తున్నది తెలియని స్థితి పిచ్చివానిది,
మనసు చెడింది.
తానే సర్వం అనే స్థితి జ్ఞానిది.
అంతా నేను అనుకుంటాడు,
అందరూ నావాళ్లు అనే స్థితి భగవంతునిది,
అందర్నీ కలుపుకుంటాడు.

నిండుదనం, సంతృప్తి, ఆనందం, సాత్వికత, సేవాభావంతో
ప్రపంచంలో జీవించే వ్యక్తి క్రమేపీ బలోపేతమౌతాడు.
ప్రపంచంలో జీవిస్తూ దానిని
ఉపయోగించుకోవాలి అనుకున్న
వ్యక్తి ఎప్పడైనా మానసికంగా బలహీనమవుతాడు.





ప్రపంచాన్ని మార్చడం ముఖ్యం కాదు,
నీవు మారడం ముఖ్యం.
ప్రపంచాన్ని మార్చాలి అనే వారంతా పిచ్చివాళ్లు.
తాను మారడం కొరకు ప్రపంచాన్ని
ఉపయోగించుకోవాలే తప్ప
నేను ప్రపంచాన్ని మారుస్తున్నాను
అనుకోవడం కేవలం భ్రమ.

వ్యక్తి మారితేనే వ్యవస్థ మారుతుంది
వ్యక్తులు మారకుండా వ్యవస్థను మార్చలేం
మనసులు మార్చకుండా భౌతిక సంపదనివ్వడం
అవివేకం. మనసులు మారితే సంపద
అవసరంలేదు.





కుటుంబం సమాజానికి
మూల ప్రమాణం,
సమాజంలో మార్పు రావాలంటే
కుటుంబం మారాలి
కుటుంబంలో అలజడి వుంటే
సమాజంలో అలజడి కలుగుతుంది.
కుటుంబం ప్రశాంతమైతే
సమాజం ప్రశాంతమవుతుంది.

మనిషి ఎంతగా ఘర్షణ పడితే
అంతగా మార్పు చెందుతాడు.
జీవితంలో కలిగే ప్రతి ఘర్షణ
సత్యానికి దగ్గర చేస్తుంది.
ఘర్షణ వేగంగా జరిగితే
అది పరిణామానికి మూలమౌతుంది
ఘర్షణ లేని స్థితి రావాలంటే
తప్పనిసరిగా ఘర్షణ పడవలసిందే.





భౌతిక సోషలిజమే కమ్యూనిజమ్
మానసిక సోషలిజమే ఆధ్యాత్మికత.
సంపదను సమానం చేయడం అసాధ్యం
మనసులను కడిగి వేయడమే సాధ్యం.

నీ చరిత్ర నీవు నిరంతరం మోస్తూ వున్నా
ఇతరుల చరిత్రలను మోస్తూ వున్నా
అది నీకు మానసిక భారం.
పైగా మార్పుకు అవరోధం
ఒక వ్యక్తి చరిత్రను వదలివేసి
అతనిని నూతనంగా చూడడమే ధ్యానం.





ప్రపంచం వెంటపడే వ్యక్తి నిత్యం
ప్రపంచంతో ఘర్షణ పడతాడు
ప్రపంచాన్ని వదలివేసిన వ్యక్తి
ప్రపంచాన్ని జయిస్తాడు.
స్వీకరణ భారంతో, జీవించే వ్యక్తి
ప్రపంచానికి బానిసవుతాడు.
సమర్పణాభావంతో జీవించే వ్యక్తి
ప్రపంచానికి రాజవుతాడు.

నీవు మారమంటే ఎవ్వరూ మారరు.
నీవు మారుతూ వుంటే వాళ్ళు మారతారు
ప్రపంచాన్ని మార్చడం అసాధ్యం అని
తెలుసుకోవడమే జ్ఞానోదయం, అదే సమాధి.





ఈ ప్రపంచంలో ఎవ్వరూ
యజమానులు కారు, సంరక్షకులే
యాజమాన్యతత్వం చట్టపరమైనది,
న్యాయపరమైనది
అది కేవలం నీ భ్రమ లేక భ్రాంతి.
చట్టం, న్యాయాలకు
అతీతమైనవాడు విశ్వానికే
యజమాని అవుతాడు.

ప్రజా సంబంధాలు పెంచుకోవడం ద్వారా
అహంకారం గట్టిపడుతుంది.
ప్రజా సంబంధాలు వదలివేయడం ద్వారా
అహంకారం కరుగుతుంది.
వ్యక్తిగత సంబంధాలు వ్యక్తిగత
ద్వేషాలుగా మారతాయి.
నియమాలు, సూత్రాలు వ్యక్తులకు
అతీతంగా జీవింపజేస్తాయి





అసెంబ్లీ, పార్లమెంటు, రాజ్యాంగం
న్యాయవ్యవస్థ చట్టపరమైనవి,అవి మేధావి వర్గం
మనుగడ కొరకు ఏర్పరచుకొన్నవే.
నైతిక విలువలను పతనం చేస్తాయి.
నైతిక విలువలు దిగజారినపుడు జరిగే
తిరుగుబాటులో ఇవి తిరస్కరింపబడతాయి.

ప్రపంచాన్ని ఎంత వరకు
మార్చావన్నది ముఖ్యం కాదు
నీవు మారుతున్నావా
లేదా అన్నది ముఖ్యం.
ప్రపంచాన్ని మాత్రమే మారుస్తూ
నీవు మారడం లేదంటే
నీవు తప్పనిసరిగా ప్రపంచాన్ని
మోసం చేస్తున్నట్లే.





Ownership is worried responsibility,
It is the root cause of entire misery
Nobody is a owner, Everybody is a
guest or guardian; leave your ownership.

ప్రపంచానికి మేలు చేయాలి
అనుకున్న ప్రతివ్యక్తి ప్రారంభంలో
ఘర్షణకు గురవుతాడు, విమర్శలను,
అవరోధాలను అవమానాలను
ఎదుర్కొనవలసి వస్తుంది.
అందుకే మధ్యలో ఆపివేస్తారు,
వెనుకంజవేస్తారు. కాని ప్రపంచానికి కాదు
నాకు నేను సేవచేసుకుంటున్నాను అనుకోవాలి.





నిరంతరం భయపడే వాడు తామసికుడు,
నిరంతరం ఇతరులను భయపెట్టేవాడు రజసికుడు,
తాను మాత్రమే ధైర్యంగా జీవించేవాడు సాత్వికుడు,
తాను ధైర్యంగా వుంటూ సమాజాన్ని
ధైర్యంగా మార్చేవాడే గురువు.

Our great ancient Rishis have formulated
a special training programme called
Brahmopadesam which dramatically alters one's
out look towards life and brought tremendous
maturity in individuals.






ఒక వ్యక్తి ఎదుగుతున్నా సమాజం వ్యతిరేకిస్తుంది,
ఒకవ్యక్తి దిగజారుతున్నా సమాజం వ్యతిరేకిస్తుంది,
అయితే ఎదిగిన తరువాత మనస్ఫూర్తిగా హర్షిస్తుంది,
దిగజారిన తరువాత మనస్ఫూర్తిగా ద్వేషిస్తుంది.

అసంతృప్తికి మూలం పోల్చుకొనడమే.
దీని ద్వారా ఆత్మన్యూనతా భావంగాని
ఆధిక్యతా భావంగాని ఏర్పడతాయి.
ఆత్మ న్యూనతా భావం ఆత్మహత్యా సదృశ్యమే
ఆధిక్యతా భావం ప్రపంచానికి ప్రమాదమే.



నీ మానసిక స్థితిని బట్టే ప్రపంచం కనుపిస్తుంది.
నీవు భయంగా వుంటే
ప్రపంచం భయంగా కనుపిస్తుంది.
నీవు ఆవేశంగా వుంటే
ప్రపంచం ఆవేశంగా కనుపిస్తుంది.
నీవు ప్రశాంతంగా వుంటే
ప్రపంచం ప్రశాంతంగా కనుపిస్తుంది.
- మార్పు నీలో రావాలి, ప్రపంచంలో కాదు.





అందమైన, ఆరోగ్యవంతమైన,
తేజోవంతమైన సంతానాన్ని ప్రపంచానికి
అందించడమే స్త్రీ అత్యుత్తమ బాధ్యత
అందుకు పురుషుడు నిరంతరం
సహకరిస్తూ వుండాలి.
యిద్దరూ సమానమే ఎవరు ఎక్కువ కాదు,
ఎవరు తక్కువ కాదు.

ప్రతి ఆలోచనా అహంకారపు సృష్టి.
ఆలోచనలేదంటే అహంకారం లేనట్లే
అది గాఢ నిద్రలో కావచ్చు, చనిపోయిన
శవంలో కావచ్చు, పరబ్రహ్మ స్థితిలో కావచ్చు.



Vedas have no begining, and no ending.
No books are meant, they are the accumulated treasury of the spiritual laws discovered by different persons at different times. The discoverers of those laws are known as Seers, we must honour them as perfect human beings.

పురాణాలు శూద్రులను నైతికంగా మార్చడం
కొరకు చెప్పిన నీతి కథలు. వానిలో వున్న
సారాంశాన్ని జీవితానికి అన్వయించుకోవాలే తప్ప
అందలి పాత్రలను పూజించితే ప్రయోజనం లేదు



శరీరమందలి నొప్పిని
గుర్తించనివాడు తామసికుడు,
శరీరమందలి నొప్పితో నిత్యం
ఘర్షణపడేవాడు రజసికుడు,
శరీరమందలి నొప్పిని
అంగీకరించేవాడు సాత్వికుడు,
శరీర మమకారం వదలి
జీవించేవాడు యోగి.



ఏ జబ్బూ లేకపోవడం ఆరోగ్యం కాదు
ఒక వ్యక్తి భౌతికంగా, మానసికంగా
విజ్ఞాన పరంగా, తత్వరీత్యా ఎదిగి
పరిపూర్ణ వ్యక్తిత్వాన్ని సంతరించుకుంటే
దానిని సంపూర్ణ ఆరోగ్యం అంటారు.

బాధ్యత అనేది సంపూర్ణ స్పందన,
అది మాటల కందని మనోభావన,
మనిషిని మానవత్వం నుండి
దైవత్వానికి మార్చే విశిష్ట సంస్కృతి,
ప్రపంచానికి తల్లిగా తండ్రిగా
జీవించే మార్గదర్శకత.





ఇస్తూ వుండే వానికి శక్తి వస్తూ వుంటుంది
పుచ్చుకునే వానికి శక్తి పోతూ వుంటుంది
ఇవ్వడం అలవాటు చేసుకో. శక్తి వస్తుంది
అడగడం అలవాటు చేసుకోవద్దు శక్తి పోతుంది

A leader is one by virtue of his enlightenment inspires the people around him so that they will lead their life with full responsibility. Leadership is not at all controlling others or doing things. It is the science of letting oneself enter into the hearts of the people.



ఈ ప్రపంచంలో మోసం అనేది అసలు లేనేలేదు.
మోసగింపబడ్డాను అనుకోవడం భ్రమ,
మోసం చేశాను అనుకోవడం భ్రమ.
ఒకరిని మోసగించడమంటే తనను తాను
మోసగించుకోవడమే.
మోసగింపబడడంలో తప్పనిసరిగా
మేలు చేయబడడం వుంటుంది.





ప్రతి ఒక్కరూ ఖరీదైన జీవితం కొరకు
వెంపర్లాడుతున్నారు,
ఖరీదైన జీవితం కేవలం
ఆత్మ సంతృప్తి కొరకు మాత్రమే,
అది మనిషి జీవించి ఉన్నంత
వరకు మాత్రమే కొనసాగుతుంది,
విలువైన జీవితం మనిషి
మరణానంతరం కూడా కొనసాగుతుంది.

ఈ విశ్వంలో ఏదీ సృష్టింపబడదు
ప్రతిదీ మార్చబడుతుంది.
పదార్థం మోతాదు మారదు,శక్తి మోతాదు మారదు
అలాగే కనుగొనబడడం అంటూ ఏదీ వుండదు.
కేవలం గుర్తించబడడం మాత్రమే వుంటుంది





బండరాయిలాగా జీవించేవాడు అజ్ఞాని,
చెట్టులాగా జీవించేవాడు సంసారి,
జంతువులాగా ప్రవర్తించేవాడు దుష్టుడు,
బుద్ధునిగా ప్రపంచాన్ని మేల్కొలిపేవాడు యోగ్యుడు.

అణచుకోవడం అధమం,
అనుభవించడం మధ్యమం,
అంగీకరించడం ఉత్తమం,
అదే సమాధికి మూలం.



మానవుడు ప్రకృతిలో ఒక భాగమే తప్ప
దానికి భిన్నం కాదు.
ప్రకృతికి వ్యతిరేకంగా జీవించే వ్యక్తిని
ప్రకృతి క్షమించదు.
ప్రకృతిని అధిగమించడం
వశపరచుకోవడం అసాధ్యం
ప్రకృతిని కాపాడే వ్యక్తిని ప్రకృతి కాపాడుతుంది.





ఎవ్వరి మీద ఆశలు పెట్టుకోవద్దు,
అవి అడియాశలవుతాయి
ఎవ్వరి మీద ప్రేమను పెంచుకోవద్దు
అది పగగా మారుతుంది
ఎవ్వరిమీద రాగం పెంచుకోవద్దు
అది ద్వేషంగా మారుతుంది
స్వచ్ఛంగా స్వతంత్రంగా, స్వేచ్ఛగా జీవించు.

తనను తాను సంస్కరించుకోనే వాడు
మాత్రమే యితరులను సంస్కరింపగలడు.
ఇతరులను సంస్కరించడమే ముఖ్యమనుకునేవాడు
తనను తాను సంస్కరించుకోలేడు.
తనను తాను సంస్కరించుకోవడంలోనే
ఇతరులను సంస్కరించడం వుంటుంది.
ఇతరులను సంస్కరించడంలోనే
వుండడమంటే ఆత్మ వంచనే అవుతుంది.





అందరూ చేస్తున్నపని నీవు చేస్తూ వుంటే
నీకు ప్రత్యేకత ఏమీ వుండదు.
ఇతరులను చేయలేని పని నీవు చేయగలిగితేనే
చరిత్ర సృష్టించగలవు.
అయితే అటువంటి సాహస కార్యం
ప్రారంభించేటప్పుడు అందరూ నిరుత్సాహపరుస్తారు
సాధించిన తరువాత శభాష్ అంటారు.
కాబట్టి తప్పక సాధించు.

సమాజానికి సేవచేయవలసిన బాధ్యత శూద్రునిది,
సమాజాన్ని పోషించవలసిన బాధ్యత వైశ్యునిది,
సమాజాన్ని రక్షించవలసిన బాధ్యత క్షత్రియునిది,
సమాజాన్ని నడిపించవలసిన బాధ్యత బ్రాహ్మణునిది.





అలజడి కలిగించే ఆలోచనలు
శక్తిని హరించివేస్తాయి
అనుభూతి కలిగించే ఆలోచనలు
శక్తినిస్తాయి. సత్కర్మల ద్వారా
అనుభూతి కలుగుతుంది
చెడు కర్మల ద్వారా
అలజడి కలుగుతుంది.

కర్మయోగంలో జీవించే వ్యక్తికి
జీవితం ఒక ఆట అవుతుంది.
కర్మ బంధంలో జీవించే వ్యక్తికి
అది నిరంతర పోరాటం అవుతుంది.






సత్యమే భగవంతుడు,
సంపూర్ణ మౌనమే భగవంతుడు,
సంపూర్ణ స్వేచ్ఛే భగవంతుడు,
సంస్కార రహితమే భగవంతుడు.

ప్రతి వస్తువులో గుణదోషముంటుంది,
ప్రతి వ్యక్తిలో గుణ దోషముంటుంది,
గుణాన్ని చూస్తూ వుంటే దోషం కనుపించదు
దోషాన్ని చూస్తూ వుంటే గుణం కనుపించదు



మంత్రానికి పనికిరాని అక్షరమేలేదు,
ఔషధానికి పనికిరాని చెట్టువేరులేదు,
యోగ్యతలేని మానవుడే లేడు, కాని
వివేకంతో ప్రవర్తించే వారే అరుదు.





ఉపకారం లేని జీవితం,
మమకారం లేని స్నేహితం,
ఓం కారం లేని మంత్రం,
ప్రాకారం లేని మందిరం,
వికారంగ నుండుచూడరే.

అజ్ఞానంనకు మూలం అవివేకం,
అవివేకంనకు మూలం అహంకారం,
అహంకారంనకు మూలం రాగం,
రాగంనకు మూలం ద్వేషం,
ద్వేషంనకు మూలం కర్మ,
కర్మకు మూలమే ఈ జన్మ.





కరెన్సీ కాగితాల కన్న
మానవ జీవితాలు మిన్న
చట్టబద్ధమైన కరెన్సీనోట్లు
నైతిక విలువలకు తూట్లు

నాలుక ద్వారా శరీర ఆరోగ్యాన్ని
తెలుసుకొనవచ్చు. అలాగే
ఆ నాలుక నుండి వచ్చే మాటలను బట్టి
మానసిక ఆరోగ్యాన్ని తెలుసుకోవచ్చు.





పొగడ్త, విమర్శ, రెండూ దురుద్దేశంతో
కూడినవే. పొగడడమన్నా, విమర్శించడ
మన్నా అసత్యానికి మూలమైనవే.
రెండింటిని వదలి వేయడమే ఉత్తమం.

ఓర్పు ఉంటే కవచాలతో పనిలేదు,
కోపం ఉంటే శత్రువులతో పనిలేదు,
మిత్రుడుంటే ఔషధంతో పనిలేదు,
దుష్టుడుంటే సర్పములతో పనిలేదు.





మన బలహీనతలే ఒ ధలకు మూలం,
మనిషి బలహీనమైతే జీవితం నరకం.
అన్నిరకాల నేరాలకు బలహీనతలే కారణం
బలంగా వుంటే దుఃఖాన్ని,
మరణాన్ని జయించగలం.

జీవితంలో సంతృప్తి పడే వ్యక్తి
ఎల్లప్పడూ ఆనందంగానే వుంటాడు.
అసంతృప్తిగా జీవించే వ్యక్తి
నిరంతరం దుఃఖంగా వుంటాడు.





ఒక వ్యక్తి విలువను నిర్ణయించవలసింది
అతనిమాటలు, చేతలు కావు
జీవన యానంలో అతడు ఏ విధంగా
మార్పు చెందుతున్నా డన్నది ముఖ్యం.

ఎంత భయంకర సమస్యకైనా
పరిష్కారం రెండింటిలో వుంది
ఒకటి కాలం, రెండు మౌనం.
యివి రెండే దాని నెదుర్కొనే ఆయుధాలు





కృతయుగం కొరకు ధ్యానం,
త్రేతా యుగం కొరకు యజ్ఞం,
ద్వాపర యుగం కొరకు అర్చనం,
కలియుగం కొరకు
నామస్మరణం చేయాలి.

నిరంతరం గమనించడమే గమనం,
ఒక వ్యక్తి ఎదుగుతూ వుంటే గమనించాలి,
ఒక వ్యక్తి దిగజారుతున్నా గమనించాలి,
వారు పొందిన ఫలితాలను కూడా గమనించాలి.





సాధారణమైన జీవితాన్ని గడిపేవారు
సాధారణంగానే మరణిస్తారు.
అతి హేయమైన జీవితాన్ని గడిపినవారు
అత్యున్నతస్థితికి ఎదుగుతారు.
నీవు ఉన్నతంగా ఎదగాలంటే
అతిహీనమైన స్థితిని అనుభవించవలసిందే
అందులో ఉన్న బాధను గుర్తించడం ద్వారా
పట్టుదల పెరుగుతుంది.

మానవుడు డబ్బుల విషయంలో అబద్దాలాడతాడు,
సెక్స్ విషయంలో రహస్యాలు దాచుకుంటాడు,
అబద్దం ద్వారా శరీరం బలహీనమవుతుంది,
రహస్యం ద్వారా మనస్సు మలినమవుతుంది.





ఈ ప్రపంచం నీ మేధస్సుకు ప్రతిబింబం
నీలో ఉన్నదే ప్రపంచంలో కనుపిస్తుంది
నీలో మంచి వుంటే ప్రపంచంలో
మంచే కనుపిస్తుంది
నీలో చెడు వుంటే ప్రపంచంలో
చెడు కనుపిస్తుంది.

అవసరాన్ని అవకాశంగా మార్చుకోవడం
అతి నీచమైన పని. అవసరానికి ఉపయోగపడడం
ఉత్తమమైన పని. ఆపదలో ఉన్న వ్యక్తికి అవసరమైన
వ్యక్తికి తప్పనిసరిగా ఉపయోగపడాలి.





బాధ్యతా రాహిత్యంగా జీవించే వ్యక్తి
భగవంతునిపై భారమేస్తాడు.
బాధ్యతగా జీవించే వ్యక్తి
అన్నింటినీ తానే భరిస్తాడు.



The science of Yoga is more
practical of all the applied sciences
and is more beneficial to mankind
under all conditions and circumstances.



సద్భావన కలిగిన వ్యక్తుల కలయికే సత్సంగం,
సత్యవంతమైన వ్యక్తుల సమ్మేళనమే సత్సంగం,
సత్పురుషులతో సాంగత్యమే సత్సంగం,
సత్సాంప్రదాయాన్ని నెలకొల్పడమే సత్సంగం.



ఒక వ్యక్తిని బలోపేతం చేసేవాడే గురువు
ఒకవ్యక్తిని బలహీన పరచేవాడే శత్రువు
బలోపేతం చేసేటప్పుడు వత్తిడి, ఘర్షణ వుంటాయి
బలవంతుడైన తరువాత ఆనందం వస్తుంది.



బానిస భావంతో జీవించే వ్యక్తి
తన చుట్టూ బానిసత్వాన్ని సృష్టించుకుంటాడు.
స్వేచ్ఛగా జీవించే వ్యక్తి తన చుట్టూ
గొప్ప వ్యక్తులను సృష్టించుకుంటాడు.



ఒక వ్యక్తి అపరిపక్వంగా ఉన్నప్పుడు
చేసిన పనులన్నీ పక్వం చెందిన
తరువాత చిన్న పిల్లల చేష్టల
మాదిరిగా కనుపిస్తాయి. అటువంటి భావన
అతని పక్వతకు చిహ్నమవుతుంది.



నిద్రావస్థలో ఉన్నప్పుడు ప్రపంచం లేదనిపిస్తుంది,
స్వప్నావస్థలో ఉన్నప్పుడు నీ ప్రపంచమే వుంటుంది,
జాగ్రదావస్థలో ఉన్నప్పుడు అందరి ప్రపంచముంటుంది,
జ్ఞానావస్థలో ఉన్నప్పుడు అంతా మాయ అనిపిస్తుంది.



Money కన్నా material విలువైనది.
material కన్నా morality విలువైనది.
morality కన్నా reality విలువైనది.
reality కన్నా spirituality విలువైనది.



భౌతిక వాదంలో బంధం వుంటుంది,
ఆధ్యాత్మిక వాదంలో స్వేచ్ఛ ఉంటుంది.
భౌతికవాదంలో అసత్యం ఉంటుంది,
ఆధ్యాత్మిక వాదంలో సత్యం ఉంటుంది.



భౌతిక వాదంలో పోటీ వుంటుంది,
ఆధ్యాత్మిక వాదంలో ఐకమత్యం ఉంటుంది.
భౌతికవాదంలో భోగం ఉంటుంది
ఆధ్యాత్మిక వాదంలో యోగం ఉంటుంది.



Every cause has its effect,
Every effect has its cause,
Without cause there is no effect.
Without effect there is no cause.
Both are inter linked.



ధర్మ, అర్థ, కామ, మోక్షాలు
చతుర్విధ పురుషార్థాలు
మొదటిది ఆచరించని వారికి
చివరిది లభించదు,
మధ్యలో ఉన్నవి రెండూ
ప్రధానమవుతాయి.

కర్మయోగికి విశ్వాసముంటుంది.
భక్తియోగికి శరణాగతి వుంటుంది
జ్ఞానయోగికి విచక్షణ వుంటుంది
ధ్యానికి పరబ్రహ్మస్థితి వుంటుంది.






కర్మయోగి చేతులను ఉపయోగిస్తాడు,
భక్తియోగి నోటిని ఉపయోగిస్తాడు,
జ్ఞానయోగి మనసును ఉపయోగిస్తాడు,
ధ్యాని హృదయాన్ని ఉపయోగిస్తాడు.

వ్యక్తుల గురించి ఆలోచించేవారు
విశ్వాన్ని గురించి మరచిపోతారు.
వ్యక్తులను వదలివేసేవారు
విశ్వంలో కలిసిపోతారు.





If you remove "matter" from
<u>materealism</u>, you will get "<u>reality</u>"
If you remove "ritualism" from
<u>spirituality</u>, you will set "<u>spirit</u>"

ఒక విషయాన్ని ఒకే కోణం నుంచి
గమనించడం ద్వారా పక్షపాతం వస్తుంది.
అన్ని కోణాల నుండి సమగ్రమంగా
విశ్లేషించినపుడు మాత్రమే అది సత్యమౌతుంది.





అహంకార స్థితి నుంచి ఆలోచించేది
ప్రతిదీ అసత్యమౌతుంది,
అది నిన్ను దహించివేస్తుంది.
అహంకారం వదలి ఆలోచించేది
ప్రతిదీ సత్యమౌతుంది,
అది నీకు వరమౌతుంది.

జీవితాన్ని ఉపరి తలంలో పరిమితంగా
చూసే వ్యక్తికి అన్నీ సమస్యలు కనుపిస్తాయి.
లోతుగా అధ్యయనం చేయగలిగితే
విలువైన ఆణిముత్యాలు కనుపిస్తాయి.





బాధ్యతగా జీవించే వ్యక్తికి బాధలుంటాయి.
అర్థం చేసుకునే వారి కన్నా అపార్థం చేసుకునే
వారే ఎక్కువ. అవి అన్నీ తాత్కాలికమే.
అర్థం చేసుకున్న తరువాత విలువ పెరుగుతుంది.
బాధలు తొలగిపోతాయి.

నటన అసహజత్వాన్ని సృష్టిస్తుంది,
అది అన్నిటా అనర్థదాయకము.
దానిని ప్రపంచం భరించదు
అతడు అందరికీ దూరమౌతాడు.





బాధ్యత అనేది అనంతమైన విశ్వంతో మొదలైంది
విశ్వమున్నంత వరకూ కొనసాగుతుంది.
వ్యక్తులు వస్తూ పోతూ వుంటారు. కానీ
బాధ్యత మాత్రం నిరంతరం కొనసాగుతుంది.

" ఈనాటి నీ శారీరక రుగ్మతలు-
ఒకప్పటి మానసిక లోపాలు
నేటి మానసిక లోపాలు -
భవిష్యత్ రుగ్మతలకు మూలాలు"





జయం అపజయం, లాభం నష్టం,
ఒక నాణేనికి బొమ్మా బొరుసులు.
ఒకదానిలో మరొకటి దాగి వుంటుంది.
ఒకటి వుందంటే రెండవది కూడా ఉన్నట్లే.

సిద్ధాంతాలను అందించే వ్యక్తులు గురువులు కారు.
అనుభవసారాన్ని అందించే వారే గురువులు.
నీ చుట్టూ వున్న ప్రతివ్యక్తి
నీకు అనుభవాన్ని ఇస్తూ వుంటాడు
కొందరు ఉపకారం చేసి అనుభవాన్నిస్తే
మరికొందరు అపకారం చేసి అనుభవాన్నిస్తారు.





ప్రపంచంలో ఏదీ ముఖ్యం కాదు,
ఎవ్వరూ ముఖ్యం కాదు కేవలం
నీవు ప్రాముఖ్యతనిస్తున్నావు.
నేను ప్రాముఖ్యం అనుకున్న వ్యక్తికి
ఎవ్వరూ ప్రాముఖ్యత నివ్వరు.
నేను ముఖ్యం కాదు అనుకున్న
వ్యక్తి ప్రాముఖ్యతను కోరుకోడు
అవసరం వుండదు.

సత్యం అనేది నోటితో చెప్పేది కాదు,
కంటితో చూసేది కాదు
చెవులతో వినేది కాదు, కేవలం
అది అనుభవించేది మాత్రమే
అనుభవాన్ని చూపించడంగాని,
వివరించడంగాని సాధ్యం కాదు
అందువలన సత్యమార్గం
మానవాళికి అతీతంగా వుంటుంది.






If you know yourself, you can know the entire world
If you know your psychology you can know the psychology of the entire world. If you conquer your self, you can conquer the entire world. If you have self control, you can control the entire world.

జై గురుదేవ
జై ధ్యానమండలి

ధ్యానమండలి - యోగ శిక్షణలు

1) ధ్యాన-వైద్య యోగ శిక్షణ (11 రోజులు - 3 1/2 గంటలు)
2) నిత్యానంద యోగ (4 రోజుల గురుకుల శిక్షణ)
3) సంకల్పసిద్ధ యోగ (5 రోజుల గురుకుల శిక్షణ)
4) సహజానంద యోగ (5 రోజుల గురుకుల శిక్షణ)
5) సత్యశోధన - ఆత్మస్థితి (6 రోజుల గురుకుల శిక్షణ)
6) గురువుల గురుకుల శిక్షణ
(15+15+15 రోజుల గురుకుల శిక్షణ)
7) బాలల వ్యక్తిత్వ వికాస శిక్షణ
(10 రోజులు, 3 గంటలు మరియు, 7 రోజుల గురుకుల శిక్షణ)
8) విద్యార్థి వ్యక్తిత్వ వికాస శిక్షణ
(10 రోజులు, 2 1/2 గంటలు)
9) మహిళా వ్యక్తిత్వ వికాస శిక్షణ
(10 రోజులు, 2 1/2 గంటలు)
10) గ్రామీణ శిబిరాలు, ఉచిత వైద్యం - యోగం (7 రోజులు)



జై గురుదేవ
జై ధ్యానమండలి

"ప్రేమారవింద" పూజ్యశ్రీ భిక్షమయ్య గురూజీ "ధ్యాన-వైద్య యోగ శిక్షణలకు" రూపకల్పన చేయడమేగాక ఆధ్యాత్మికత మరియు శాస్త్రీయతలను సమన్వయపరచిన శిల్పి. అనన్యమైన పరిత్యాగం, నిరంతర సేవాభావంతో, జీవనయానం సాగించే మహాగురు పరంపర వారసులు. అతి సాధారణమైన సాదాసీదా కుటుంబంలో జన్మించి కళాశాల అధ్యాపకునిగా జీవితాన్ని కొనసాగిస్తూ ఆధ్యాత్మిక సోపానాలధిరోహించిన మహనీయులు. సమర్ధవంతంగా సంసార జీవితాన్ని కొనసాగిస్తూనే, ప్రపంచాన్ని ఆదర్శవంతంగా, శక్తివంతంగా తీర్చిదిద్దడమే జీవిత పరమార్ధమని ప్రభోదించే మానవతా సమతావాది. శీలం, సత్ప్రవర్తన, క్రమశిక్షణలనే ఆయుధాలతో గురువుగా జీవిస్తూ, గురుపరంపరకు వారసులను అందించాలనే ధ్యేయంతో ముందుకు వెళుతున్న ఆధ్యాత్మిక పిపాసి. ప్రపంచాన్ని ఆరోగ్యం వైపుకు మళ్ళించే తపనతో విప్లవాత్మక మార్పుకోసం పరితపించే మహోన్నత వ్యక్తి. శాస్త్రీయత ఉంటేనే ఆధ్యాత్మికత సులభమౌతుందనే సంకల్పంతో మేధావి వర్గాన్ని మేలుకొలపాలనే భావంతో సుదీర్ఘ యజ్ఞం నిర్వహిస్తున్నారు.

- ధ్యానమండలి